01ATP05F_01ATP05F.qxd 05-01-2026 PM 10:58 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 06 జనవరి 2026 పేజీలు : 04

# తనకల్లు పోలీస్‌స్టేషన్ ఎదుటే వ్యక్తి దారుణహత్య



హత్యకు గురైన ఈశ్వరప్ప (ఫైల్‌ఫోటో)

**తనకల్లు, జనవరి 5 ప్రభాతవార్త**

తనకల్లు మండల పోలీస్‌స్టేషన్ ఎదుట సోమవారం తెల్లవారుజామున ఈశ్వరప్ప అనే వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తనకల్లు మండలం మార్పురివాండ్లపల్లికి చెందిన ఈశ్వరప్పను రాగినేపల్లికి చెందిన హరి, చెన్నప్పలు తెల్లవారుజామున 3 గంటల సమయంలో తనకల్లు పోలీస్‌స్టేషన్ ఆవరణంలో కాపు కాచి వేట కొడవలితో దారుణంగా నరికి హత్య చేసినట్లు సమాచారం. రాగినేపల్లికి చెందిన హరి భార్య గత నాలుగు రోజులుగా కనపడకపోవడంతో పోలీస్‌స్టేషన్లో అతని ఫిర్యాదు మేరకు పోలీసులు నాలుగు రోజుల క్రితమే మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే హరి భార్యను ఈశ్వరప్ప వెంట తీసుకు వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. మృతుడు ఈశ్వరప్ప హరి భార్యతో కలిసి నెల్లూరు సమీపంలోని గూడూరు వద్ద

- **అక్రమ సంబంధమే హత్యకు కారణమా ?**

ఉన్నట్లు సమాచారం రావడంతో హెడ్ కానిస్టేబుల్ రామాంజనేయులు హరిని వెంట తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. గూడూరు నుండి హరి భార్యతో పాటు ఈశ్వరప్పను తెల్లవారుజామున 3 గంటలకు తనకల్లు పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చారు. ముందస్తుగా వేట కొడవలితో కాపుకాచిన మహిళ భర్త హరితో పాటు అతని సోదరుడు చెన్నప్ప దారుణంగా హత్య చేసినట్లు సమాచారం. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ గేటు ముందే హత్య జరగడంతో ఈశ్వరప్పను పోలీసులు ఎందుకు బయటికి పంపించారు. వేట కొడవలి వారి వద్ద ఎలా ఉంది, అన్న అనుమానాలు పోలీసుల విచారణలో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీస్‌స్టేషన్ ఎదుటే హత్య జరగడంతో తనకల్లు ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

# 20 సంవత్సరాలుగా నెలకొన్న సమస్యకు పరిష్కారం



ల్యాండ్ పొజిషన్ సర్టిఫికెట్లను లబ్దిదారులకు అందజేస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

- ల్యాండ్ సర్టిఫికెట్‌తోపాటు పక్కా గృహాలు మంజూరు
- రెవెన్యూ క్లీనిక్‌ల ద్వారా భూ సమస్యల పరిష్కారం
- ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

**కదిరి, జనవరి 5 ప్రభాతవార్త**

కదిరి మున్సిపల్ పరిధిలోని కుటాగులలో 20 సంవత్సరాలుగా నెలకొన్న భూ సమస్యలను ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, రెవెన్యూ అధికారులు రెవెన్యూ క్లీనిక్‌ల ద్వారా పరిష్కరించారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన డివిజన్ స్థాయి రెవెన్యూ క్లీనిక్‌లో 60 మంది లబ్దిదారులకు ల్యాండ్ పొజిషన్ సర్టిఫికెట్లతోపాటు పక్కా గృహాలను మంజూరు చేస్తూ ఆ పత్రాలను ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. 2004-2009 సంవత్సరాల మధ్య కుటాగులలో ఇందిరమ్మ ఇళ్లల్లో పెద్ద కుంభ కోణం జరిగిందని, అప్పటి కాంగ్రెస్, ఇప్పటి వైసిపి నేతలు పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడ్డారన్నారు. పేదల ఇండ్లను లాక్కున్నారని ఆరోపించారు. 60 మంది లబ్దిదారులు 20 సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన రెవెన్యూ క్లీనిక్‌ల ద్వారా వారి సమస్యను పరిష్కరించామన్నారు. వ్యవస్థల మీద నమ్మకం సన్నగిల్లే విధంగా జగన్‌మోహన్‌రెడ్డి వ్యవహరించారని ఎమ్మెల్యే విమర్శించారు. జగన్ పాలనలో భూ కబ్జాలు, సెటిల్ మెంట్లు తప్పా ప్రజలకు చేసింది శూన్యమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సమర్థవంతంగా పని చేస్తూ ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరిస్తున్నామని ఎమ్మెల్యే కందికుంట స్పష్టం చేశారు. భూ సమస్యపై శాశ్విత పరిష్కారం చూపిన కూటమి ప్రభుత్వానికి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌కు లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వివిఎస్ శర్మ, మున్సిపల్ చైర్‌పర్సన్ దిల్షాదున్నీసా బాహుద్దీన్, రెవెన్యూ డివిజన్ పరిధిలోని తహాశీల్దారులు, రెవెన్యూ సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాటకీయంగా బొమ్మనహాళ్ ఎంపీపీ ఎన్నిక



ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షిస్తున్న డి.ఎస్.పి

- ఎట్టకేలకు ఎంపీపీ పీఠం టీడీపీ కైవసం
- ఎంపీపీగా ముల్లంగి నాగమణి విజయం
- కోరంలో పాల్గొని బహిష్కరణ అంటూ కొందరు సభ్యులు హైడ్రామా
- భారీ పోలీసు బందోబస్తు మధ్య ఎన్నిక పూర్తి
- ఆహ్వానితులుగా ఎంపీ, ఎమ్మెల్యే

**రాయదుర్గం(బొమ్మనహాళ్), జనవరి 5 ప్రభాతవార్త**

బొమ్మనహాళ్ మండల ప్రజా పరిషత్ అధ్యక్ష పదవి తెలుగుదేశం పార్టీ ఖాతాలో పడింది. ఖిఉప్పరహాళ్ ఎంపిటీసీ సభ్యురాలు ముల్లంగి నాగమణి మెజారిటీ సాధించి ఎంపీపీగా ఎన్నికయ్యారు. గతంలోపద్మ రాజశేఖర్ రెడ్డి ఎంపీపీ గా రాజీనామా చేయడంతో, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నోటిఫికేషన్ జారీ ఆయన నేపథ్యంలో సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల జరిగాయి. ఎన్నికల ప్రత్యేకాధికారిగా తహాసీల్దార్ గంగాధర్మ, నియమించారు తాసిల్దార్ తోపాటు ఎంపీడీఓ విజయభాస్కర్ ఎన్నిక నిర్వహించారు. ఈఎన్నికకు ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎంఎల్ఎ కాలవ శ్రీనివాసులు, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మినారాయణలు హాజరయ్యారు.మం డలంలో 16 మంది ఎంపీటీసీ సభ్యులు ఉండగా 15 మంది ఎంపీటీసీ సభ్యులు హాజరయ్యారు. ఎంపీపీ ఎన్నికల ప్రత్యేక సమావేశం జరుగుతున్న సమయంలో ఎంపీపీ పదవి కోసం ఆశపడ్డా ఉదేహాళ్ ఎంపీటీసీ సభ్యురాలు కరూరు కల్పనతో మరో ఏడు మంది ఎంపీటీసీ సభ్యులు ఓటింగ్ నందు పాల్గొనకుండా బయటకు వెళ్లారు. మిగిని వారు 7 మంది ఎన్నికల ప్రక్రియలో పాల్గొనడంతో ఉప్పరాహాళ్ ఎంపీటీసీ, సభ్యురాలు ముల్లంగి నాగమణికి మద్దతుగా 7 మంది చేతులు ఎత్తి వారి మద్దతు తెలిపారు. మెజారిటీ సాధించిన ముల్లంగా నాగమణి విజయం సాధించినట్లు ఎన్నికల ప్రత్యేకాధికారుఇ గంగాధర విజేతగా ప్రకటించారు. అనంతరం మండల అధ్యక్షులుగాఎన్నిక కాబడిన ముల్లంగి నాగమణికి ధృవీకరణ పత్రాన్ని ఎన్నికల అధికారి అందించారు. దర్గాహోన్నూరు1 ఎం పీటీసీ సభ్యురాలు నాగరత్నమ్మ గైర్హాజరయ్యారు. కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు ఆధ్వర్యంలో రాయదుర్గం రూరల్ సీఐ వెంకటరమణ, బొమ్మనహాళ్ ఎస్ఐఐ నబీరసూల్ భారీ బందోబస్తు నిర్వహించారు. ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత ఎన్నిక జరిపించారు. కొందరు ఎంపిటీసీలు హైడ్రామామండల పరిషత్ఖికార్యాలయంలో జరిగిన ఎంపీపీ ఎన్నికలో కొందరు వైసీపీకి చెందిన ఎంపీటీసీ సభ్యులు హైడ్రామాకు తెరలేపారు. కోరమ్ లో పాల్గొని ఎన్నికల ప్రక్రియ మొదలైన తరువాత బహిష్కరణ అంటూ వైసీపీ హైడ్రామాకు తెరలేపడంపై విమర్శలు వ్యక్తం అయ్యాయి. కొందరు ఎంపీటీసీ లు ముల్లంగి నాగమణికి మద్దతు బలంగా మారింది. దీంతో మా ఎంపీటీసీ సభ్యుడని దాచిపెట్టారని చివరి సమయంలో వదిలిపెట్టారని వైస్ ఎంపీపీ రమేష్, ఎంపిటీసీ సభ్యులు కల్పన, శివశరణమ్మ తదితరులు ఆరోపించారు. పట్టుసాధించుకున్న ముల్లంగి సోదరులు +2019 ఎన్నికల సమయంలో ముల్లంగి నారాయణస్వామి, ముల్లంగి భాస్కర్నాయుడ టీడీపీ నుండి వైసీపీలో చేరారు. వైసీపీ గెలుపుకోసం అప్పుడు ఎంతో కృషిచేశారు. ఎంపీపీ పదవి కోసం తీవ్ర పోరాటం చేసిన నిరాశ ఎదురైంది. 2024 ఎన్నికల సమయంలో తిరిగి టీడీపీ గూటికి వచ్చారు. ఇటీవల పద్మ తన ఎంపీపీ పదవికి వ్యకి గత కారణలతో రాజీనామ చేయడంతో ఎంపీటీసీ సభ్యులు కొందరు ముల్లంగి నారాయణస్వామి భార్య నాగమణికి మద్దతు తెలపడంతో ఎంపీపీ గా నాగమణి గెలిచారు. ఖిదింతో ఎంపీపీ పదవికోసం పోరాటం చేస్తున్నా వారి పదవి కాలం ముగిసిలోపు ముల్లంగి సోదరు స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు టీడీపీ నాయకులు కొత్తపల్లి మల్లికార్జున, కొత్తపల్లి తిమ్మరాజు తదితరుల సహకారంతో ఎంపీపీగా నిలిచామని ముల్లంగి నారాయణస్వామి, బాస్కర్ అన్నారు.

# అనంతకు కృష్ణ జలాలు అనంత వెంకటరెడ్డి చలవే

*- అనంత వెంకటరెడ్డి 26వ వర్ధంతి కార్యక్రమంలో వక్తలు*



అనంత వెంకటరెడ్డి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న నేతలు



అనంత వెంకటరెడ్డి ఘాట్ వద్ద నివాళులు అర్పిస్తున్న తనయుడు అనంత వెంకటరామిరెడ్డి



అనంత వెంకటరెడ్డి ఘాట్ వద్ద నివాళులు అర్పిస్తున్న కుటుంబీకులు, మహిళా నేతలు



ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదానం నిర్వహిస్తున్న నేతలు

**అనంతపురం సిటీ, జనవరి 5 ప్రభాతవార్త**

కరువు నిలయమైన అనంతపురం జిల్లాకు కృష్ణ జలాలు సాధనలో మాజీ ఎంపి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ దివంగత నేత అనంత వెంకటరెడ్డి చేసిన కృషి ప్రధాన కారణమని పలువురు వక్తలు కొనియాడారు.

దివంగత నాయకుడు అనంత వెంకటరెడ్డి 26వ వర్ధంతిని పురస్కరించుకుని నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఉన్న అనంత వెంకటరెడ్డి విగ్రహానికి, రోటరీ పురం వద్ద ఉన్న అనంత వెంకటరెడ్డి ఘాట్ వద్ద పలువురు నేతలు, అనంత అభిమానులు ఘన నివాళులు అర్పించారు. నగరంలోని అనంత వెంకటరెడ్డి విగ్రహం వద్ద, రోటరి పురం వద్ద ఉన్న ఘాట్ వద్ద అనంత వెంకటరెడ్డి తనయుడు అనంత వెంకటరామిరెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీలు మంగమ్మ, శివరామిరెడ్డి, మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, మాజీ మంత్రి శైలజానాథ్, మాజీ ఎమ్మెల్యేలు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, వై.వెంకటరామిరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, మాజీ ఎంపి గోరంట్ల మాధవ్, వైసిపి బిసి సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్‌గౌడ్, పంచాయితీ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్రారెడ్డిలతోపాటు అనంత వెంకటరెడ్డి కుటుంబీకులతోపాటు అనంతపురం నగరంతోపాటు పలు ప్రాంతాల నుంచి విచ్చేసిన అనంత వెంకటరెడ్డి శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు తరలివచ్చి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. తన తండ్రి విలువలు, విశ్వసనీయత, నిజాయితీ తమకిచ్చిన ఆస్తులని నేటికీ వాటినే పాటిస్తున్నామన్నారు. దివంగత నేత అనంత వెంకటరెడ్డి తనయుడు కావడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఆయన చూపిన మార్గంలో ముందుకు వెళ్తానని పేర్కొన్నారు. జిల్లాలో సాగునీటి రంగ అభివృద్ధికి తన తండ్రి చేసిన సేవలను గుర్తించి దివంగత నేత వైఎస్ఆర్ హంద్రీనీవా సుజల స్రవంతి పథకానికి అనంత వెంకటరెడ్డి హంద్రీనీవా సుజల స్రవంతి పథకంగా నామకరణం చేశారన్నారు. తన సుదీర్ఘ రాజకీయ జీవితానికి మార్గ దర్శకులు తన తండ్రి అనంత వెంకటరెడ్డి చూపిన మార్గమే కారణమని పేర్కొన్నారు. అదే విధంగా గోరంట్ల మాధవ్, మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, బిసి సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బిసి రమేష్‌గౌడ్ మాట్లాడుతూ.. రాయలసీమలో ఎమ్మెల్యే, ఎంపి, ఎమ్మెల్సీగా మూడు పదవులు నిర్వహించిన ఏకైక నాయకుడు దివంగత నేత అనంత వెంకరెడ్డి మాత్రమే అన్నారు. ముఖ్యంగా జిల్లాలో కరువు నివారణ కోసం డిపిఎపి, డిడిపి పథకాలను తీసుకొచ్చిన ఘనత దివంగత నేత వెంకటరెడ్డి కృషి ఫలితమేనని పేర్కొన్నారు. దివంగత నేత అనంత వెంకటరెడ్డి రాజకీయ జీవితంలో కొనసాగుతున్న సమయంలో జిల్లాలో ఫ్యాక్షన్ తీవ్రత అధికంగా ఉండేదన్నారు. అయినప్పటికీ ఫ్యాక్షన్ రాజకీయాలు చేయకుండా నేరచరిత్రను ప్రోత్సహించకుండా శాంతి స్థాపన దిశగా రాజకీయాలు చేశారన్నారు. మహానీయుని స్ఫూర్తితో నేటి రాజకీయ నేతలు పనిచేయాలని సూచించారు. నూతన రాజకీయ నేతలకు అనంత వెంకటరెడ్డి మార్గదర్శకులన్నారు. హంద్రీ నీవా సాధనలో ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. వివాదాలకు దూరంగా ఉంటూ రాజకీయాలు చేశారని, జిల్లాకు పెద్ద మనిషిగా అనంత వెంకటరెడ్డికొనసాగారని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన ంత వెంకటరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, బిసి రమేష్‌గౌడ్, ఇతర నాయకులతో కలిసి రోగులు, వారి సహాయకులకు అన్నదానాన్ని నిర్వహించారు. అనుబంధ సంఘాల అధ్యక్షులు, సీనియర్‌నేతలు, కార్పోరేటర్లు పాల్గొని అనంత వెంకటరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో దివంగతనేత అనంత వెంకటరెడ్డి కుటుంబ సభ్యులు అనంత వెంకటరామిరెడ్డి, అనంత సుబ్బారెడ్డి, అనంత చంద్రారెడ్డి, అనంత మీన, ప్రొఫెసర్ విద్యా సాగర్‌రెడ్డి, సువర్ణ అనంత లిఖితలతోపాటు పలువురునాయకులు పాల్గొన్నారు.

# రికార్డు స్థాయిలో జాతీయ రహదారి నిర్మాణ పనులను చేపట్టిన రాజ్ పత్ ఇన్ ప్రా సంస్థ

- పూజ చేసి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే, మాజీమంత్రి, ఆర్జే రత్నాకర్



రోడ్డు పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే,మాజీమంత్రి, ఆర్జే రత్నాకర్, సంస్థ ప్రతినిధులు

**పుట్టపర్తి టౌన్, జనవరి 05, ప్రభాతవార్త**

ప్రపంచ రికార్డు సాధించేలా బెంగళూరు టు విజయవాడ ఎకనామిక్ కారిడార్ 544 జీ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను చేపట్టి మరోసారి ప్రపంచ గిన్నిస్ రికార్డు సొంతం చేసుకొనే ప్రయత్నంలో భాగంగా పుణెకు చెందిన రాజ్ పత్ ఇన్ ప్రా కాన్ సంస్థ శ్రీకారం చుట్టింది.ఇప్పటికే దేశంలో మూడు జాతీయ రహదారి పనుల నిర్మాణాన్ని చేపట్టి గిన్నిస్ రికార్డు సొంతం చేసుకున్న ఈ సంస్థ నాలుగవ సారి ప్రపంచ గిన్నిస్ వరల్డ్ రికార్డు ను సొంతం చేసుకొనే ప్రయత్నంలో భాగంగా సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం సాదార్ల పల్లి సమీపంలో సోమవారం రాజ్ పత్ ఇన్ ప్రా కాన్ సంస్థ సిఎండి జగదీష్ కదర్,కుటుంబ సభ్యులు, పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, శ్రీ సత్యసాయి సెంటర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్జె రత్నాకర్, ఎన్ హెచ్ ఏ ఐ రీజినల్ డైరెక్టర్ ఆర్కే సింగ్, రాజ్ పత్ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ శివనాథ్ దస్కిన్ ,తృప్తి నాయక్ తోపాటు రాజ్ పత్ ఇన్ ప్రా కాన్ సంస్థ అధికారులు, హైవే ఉన్నతాధికారులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఈ గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభోత్సవాన్ని చేపట్టింది. ఈ సందర్భంగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ సత్యసాయి బాబా ఆశీస్సులతో పుట్టపర్తి నియోజవర్గం లో ఈ రికార్డు పనులు ప్రారంభం కావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు.సత్యసాయి బాబా 100 వ శత జయంతి వేడుకల సందర్భంగా ఈ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు ఇక్కడ చేపట్టడం ఎంతో అభినందనీయం అన్నారు.ఈ నిర్మాణ పనులు 6 లైన్లతో ఇరువైపుల 56 కి.మీ రహదారి పనులు సుమారు 153 కి మీ ఈనెల 11 లోపు పూర్తి చేసేలా రికార్డు స్థాయిలో పనులు చేపట్టాలని సంస్థ భావించడం ఎంతో అభినందనీయం అన్నారు. గతంలో ఈ సంస్థ ఆధ్వర్యంలో దేశంలో మూడు జాతీయ రహదారి పనులు చేపట్టి గిన్నిస్ రికార్డు సొంతం చేసుకుందని గుర్తు చేశారు. అదే రికార్డును బద్దలు కొట్టడానికి పుట్టపర్తి నియోజకవర్గంలో రాజ్ పత్ ఇన్ ప్రా కాన్ సంస్థ ఈ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసి ప్రజలకు మంచి రవాణా సౌకర్యాన్ని కల్పించి మరెన్నో పనులు చేపట్టాలని కోరారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, రాజ్ పత్ ఇన్ ప్రా కాన్ సంస్థ ఆధ్వర్యంలో సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజవర్గం లో రికార్డు పనులు చేపట్టడం ఎంతో అభినందనీయం అన్నారు. ఈ సంస్థ ఆధ్వర్యంలో సత్యసాయి బాబా 100 వ జయంతి వేడుకల్లో వివిధ అభివృద్ధి పనుల్లో భాగస్వాములు కావడం,మళ్లీ ఈరోజు ప్రపంచం గిన్నిస్ ప్రపంచ గిన్నిస్ రికార్డు సాధించేలా బెంగళూరు టు విజయవాడ ఆర్థిక కారిడార్ జాతీయ రహదారి నిర్మాణ పనులు చేపట్టడం అత్యంత గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్ పత్ ఇన్ ప్రా కాన్ సంస్థ అధికారులు , జాతీయ రహదారుల కేంద్ర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు కూటమి పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మరో గిన్నిస్ బుక్ఆఫ్ వరల్డ్ రికార్డు కోసం శ్రీకారం చుట్టిన రాజ్‌పథ్ ఇన్ఫ్రాకాన్

**- బాబా ఆశీస్సులతో సాధించి తీరుతాం - సంస్థ ఎండి జగదీష్ కదం**



మట్లాడుతున్న రాజ్‌పథ్ ఇన్ఫ్రాకాన్ అధినేతలు



పాల్గొన్న సెంట్రల్‌ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తదితరులు

**శ్రీసత్యసాయి జిల్లా, జనవరి 05, ప్రభాతవార్త ప్రతినిధి:**

భారత దేశంలోని రహదారుల నిర్మాణ రంగంలో గతంలో తాను నెలకొల్పిన గిన్నిస్ వరల్డ్ రికార్డును తిరిగి రాయడానికి రాజ్‌పథ్ ఇన్ఫ్రాకాన్ ప్రైవేటు లిమిటెడ్ సోమవారం శ్రీకారం చుట్టినట్లు ఆ సంస్థ వ్యవస్థాపకులు ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అయిన జగదీష్ కదం తెలిపారు. నల్లమాడ సమీపంలోని గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులను జరుగుతున్న ప్రాంతంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ, భారతదేశంలోనే తమ సంస్థ నిర్మాణ రంగంలో పేరెన్నిక గలదని, 1988లోనే స్థాపించడం జరిగిందన్నారు. 2021 సంవత్సరం లో కోవిడ్ సమయంలో మహారాష్ట్రలోని సతర్ జిల్లాలో పూసేగాన్ మరియు మసూర్‌నే మధ్య 39.691 కిలో మీటర్ల బిట్యుమనస్ కాంక్రీట్ రోడ్డు 24 గంటల్లో వేసి ఇండియ బుక్ రికార్డు నెలకొల్పడం జరిగిందన్నారు. అదే విధంగా 2022లో సూరత్ నుండి కలకత్తా వరకు జాతీయ రహదారి 53 నిర్మాణంలో 75 కిలో మీటర్ల సింగల్ లేన్ బిట్యుమనస్ కాంక్రీట్ రోడ్డును 5 రోజుల్లో వేసి గిన్నిస్ బుక్ఆఫ్ వరల్డ్ రికార్డు నెలకొల్పినట్లు ఆయన తెలిపారు. ఇదే స్ఫూర్తితో ప్రపంచంలోనే మొదటి సారి ఒక ఇన్ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ వారు ఒక రహదారి నిర్మాణ విభాగం లో 4 గిన్నీస్ బుక్ఆఫ్ వరల్డ్ రికార్డులను సాధించాలనే ప్రయత్నాలకు సోమవారం శ్రీకారం చుట్టారు.

ప్రస్తుతం విజయవాడ నుండి బెంగుళూరుకు వెళ్ళే గ్రీన్ ఫీల్డ్ హైవే ఎన్‌హెచ్ 544జి జాతీయ రహదారి నిర్మాణంలో ఈ నెల 05వ తేది నుండి 12వ తేది వరకు 7 రోజుల్లో 156 కిలోమీటర్ల సింగల్ లేన్ బిట్యూమనస్ రోడ్డును పూర్తి చేసేందుకు సంసిద్ధమై సోమవారం తమ టీం మొత్తం పనులలో నిమగ్నమైందన్నారు. తాము వేస్తు న్న ఈ రోడ్డు 11.5 మీటర్ల వెడల్పుతో మూడు లేన్‌ల రోడ్డుగా ఉంటుందని, ఈ మొత్తం దూరాన్ని సింగల్ లేన్‌గా పరిగణిస్తూ మొత్తం 156 కిలోమీటర్ల సింగల్‌లేన్ రోడ్డు అవుతుందని వివరించారు. జాతీయ రహదారుల నిర్మాణాల యొక్కనిబంధనలను పాటిస్తూ అధికారుల సమక్షంలో రాత్రింబ వుళ్ళు ఏ ఒక్క నిమిషం వృధా కాకుండా నాణ్యతతో కూడిన జాతీయ రహదారి నిర్మాణంలో దాదాపు 600 మందికి పైగా పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. పనులు వేగవంతంగా కొనసాగించేందుకు అన్ని రకాల అధునాతన యంత్రాలతో పాటు నిష్ణాతులైనటువంటి ఇంజనీరింగ్ విభాగం పని చేస్తోంద న్నారు. శ్రీ సత్యసాయి జిల్లాలోని పుట్టపర్తి రూరల్ పరిధిలోని సాతర్ల పల్లి సమీపంలో ఈ పనులను శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్‌మేనే జింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఆర్‌డిఓ సువర్ణ, ఆ సంస్థ అధినేతలు అయిన జగదీష్ కదం, పురుషోత్తం గంగాధర్, ఆర్.కె.సింగ్‌లు ఉదయం 09:30 గంటలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సంస్థ వానవోలు నుండి వంకరకుంట ప్యాకేజీ-2 మరియు వంకర కుంట నుండి ఓడుల పల్లి ప్యాకేజీ-3లను దక్కించుకొని 1200 కోట్ల వ్యయంతో రహదారి పనులు చేపట్టినట్లు తెలిపారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా ఆశీస్సులతో ఈ రహదారిని 7 రోజుల్లో పూర్తి చేసి గిన్నిస్ బుక్ఆఫ్ వరల్డ్ రికార్డును సాధించి తీరుతామన్న ధీమాను ఆ సంస్థ ఛైర్మన్ అయిన జగదీష్ కదం, జనరల్‌మేనేజర్ పురుషోత్తం గంగాధర్‌లు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం నిరంతరం గిన్నిస్ బుక్ఆఫ్ వరల్డ్ రికార్డు అధికారుల పర్యవేక్షణలో అనుని త్యం వీడియో రికార్డింగ్‌తో ఈ పనులు కొనసాగుతున్నాయన్నారు. తాము దక్కించుకున్న ఈ రెండు ప్యాకేజీలను ఈ నెల 26వ తేది లోపు పూర్తి చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ పనులను పరిశీలించడానికి కేంద్రమంత్రి నితిన్ గడ్కారీ స్వయంగా రానున్నట్లు వారు తెలిపారు. తమ ప్రయత్నాలకు రాష్ట్ర ప్రభుత్వంతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలేకాకుండా కేంద్ర ప్రభుత్వం మద్దతు కూడా అందుతున్న దన్నారు. ముఖ్యంగా కేంద్రమంత్రి నితిన్ గడ్కార్ తమ ప్రయత్నాలను ప్రోత్సహించడమే కాకుండా స్వయంగా జనవరి 12వ తేది అవార్డులను జాతికి అంకితం చేయడానికి వస్తున్నారని వారు తెలిపారు.

# తుంపెర డీప్ హెడ్ గురించి వెంకటరామిరెడ్డికి ఏమి తెలుసు

**- మేము ఇప్పటి నుంచి కొట్టుకుంటూపోతే మీరు తట్టుకుంటారా...! - ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిపై జె.సి ప్రభాకర్‌రెడ్డి ఫైర్**



జె.సి ప్రభాకర్‌రెడ్డి

**తాడిపత్రి అర్బన్, జనవరి 5 ప్రభాతవార్త**

నార్పల వద్ద ఉన్న తుంపెర డీప్ హెడ్ గురించి ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి ఏమి తెలుసని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఫైర్ అయ్యారు. సోమవారం ఉదయం హెచ్‌ఎల్‌సి ద్వారా తాడిమర్రి మండలానికి నీరు ఇవ్వాలంటూ అనంతపురం జిల్లా కలెక్టర్‌ను మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి కలిశారు. కలెక్టర్‌ను వెంకటరామిరెడ్డి కలవడంపై జె.సి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు తుంపెర గురించి నీకు ఏమి తెలుసని, కొన్ని రోజుల క్రితం తుంపెర దగ్గర పైపులు ఎవరు పీకారు, ఎవరు ధ్వంసం చేశారో నీకు తెలుసా అంటూ జె.సి ఫైర్ అయ్యారు. కొన్ని రోజుల క్రితం ధర్మవరంకు చెందిన కొంతమంది వ్యక్తులు తుంపెర దగ్గర పైపులు పీకారని, కావాలంటే వాళ్ల ఫోటోలు కూడా నా దగ్గర ఉన్నాయని, పైపులు ధ్వంసం చేయడం వలన హెచ్‌ఎల్‌సి నీరు వృధాగా చిత్రావతి నదిలోకి పోయిందని దీని వలన మీకు ఏమైనా లాభం వచ్చిందా అంటూ జె.సి ప్రశ్నించారు. ఇన్ని రోజులు నువ్వు బాగా చదువుకున్న వాడివి, తెలివి ఉంది అని అనుకున్నానని, మీ ధర్మవరం నియోజకవర్గానికి చెందిన వ్యక్తులు పైపులు ధ్వంసం చేయడం వలన యల్లనూరు, పుట్లూరు మండలాలకు తాగడానికి నీరు లేకుండా పోయిందన్నారు. ఫస్ట్ సోకులు చేయడం తగ్గించుకో అసలు నీకు జాగ్రఫీ తెలియదు, మాటి మాటికి 3 సంవత్సరాల తరువాత చెబుతా అంటున్నావ్, ఏమి చేస్తారు మీరు వస్తే కొడతారు అంతే కదా, మేము ఇప్పటి నుండే కొట్టటం స్టార్ట్ చేస్తే మీరు తట్టుకుంటారా అంటూ జె.సి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

02ATP27_02ATP27.qxd 05-01-2026 PM 10:41 Page 1



# వికసిత్ భారత్ దిశగా మండలంలో గ్రామ సభలు

**వికసిత్ భారత్ - జి రామ్ జి కార్యక్రమానికి గ్రామ స్థాయిలో విస్తృత స్పందన**

**125 రోజులు - నిరుద్యోగ యువతకు ఉపాధి హామీపై అవగాహన**

**గ్రామ సభల ద్వారా వికసిత్ గ్రామ పంచాయతీల ప్రణాళికలు**

**సామాజిక న్యాయం, ఆర్థిక సాధికారతపై దృష్టి**

**ప్రజలతో నేరుగా అనుసంధానమైన పాలన విధానం**

**ప్రభుత్వ పథకాల అమలుపై గ్రామస్తులకు స్పష్ట**

బ్రహ్మ సముద్రం జనవరి 5 ప్రభాతవార్త


కార్యక్రమంలో మాట్లాడుతున్న కన్వీనర్

బ్రహ్మసముద్రం మండలం సంతే కొండాపురం గ్రామంలో వికసిత్ భారత్ - జి రామ్ జి (125 రోజులు) కార్యక్రమంలో భాగంగా గ్రామ సభను గ్రామ సర్పంచ్ వనిత మల్లికార్జున ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ గ్రామ సభలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, గ్రామ పంచాయతీ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.కళ్యాణదుర్గం నియోజకవర్గ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమానికి టీడీపీ బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములుమరియు మార్కెట్ యార్డ్ చైర్మెన్ లక్ష్మీదేవి రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా టీడీపీ మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు మాట్లాడుతూ గ్రామాలను వికసిత దిశగా తీసుకెళ్లాలంటే ప్రతి గ్రామస్థుడు బాధ్యతగా భాగస్వామిగా మారాలని, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వ పథకాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి దిశగా తెలుగుదేశంపార్టీ ముందుకుసాగుతుంటే గడిచిన వైసిపి హయాంలో ఎంపీగా ఉండి కళ్యాణదుర్గం వైపు కన్నెత్తి చూడకుండా ఎంపీగా ఉండి అభివృద్ధికి నోచుకోకుండా ప్రజలకు అన్యాయం చేసిన తలారి రంగయ్య తెలుగుదేశం పార్టీపై అసత్య ప్రచారాలు చేయడం మానుకొని అభివృద్ధికి సహకరించాలని మండిపడ్డారు గ్రామాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు ఈ గ్రామ సభలో ఎంపీడీవో రంగనాయకులు, కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు సింగల్ విండో అధ్యక్షులు అంకె ఓబులేష్, జడ్పిటిసి ప్రభావతి, మార్కెట్ డైరెక్టర్ విరుపాక్షి, డీలర్లు నల్లమల, సీనప్ప, చనమల్ల, శ్రీరాములు, ఇంచార్జ ఎర్రి స్వామి, నాగరాజు, ఆనిమేటర్స్, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామీణ ఉపాధి హామీకి మెరుగైన హామీని అమలు చేయడమే "జీరాంజి"లక్ష్యం

**గ్రామసభల ద్వారా ప్రజలకు అవగాహఎంపీడీఓ జిలానిభాష**

శెట్టూరు, జనవరి 05 ప్రభాతవార్త


గ్రామ సభలో మాట్లాడుతున్న ఎంపీడీఓ జిలాని భాష

వికసిత్ భారత్ జిరాంజికార్యక్రమంలో భాగంగా సోమవారం జనవరి05నుండి12వ తేదీ వరకు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో గ్రామసభలు ఎంపీడీఓ జిలాన్ భాష ఆధ్వర్యంలో నిర్వహించారు. మొదటి రోజు కొన్ని గ్రామాలలో డిప్యూటీ ఎంపీడీఓలు సరితా, రఘురామరావ్, ఏపిఓ నీరజ, ఈసీ భారతి, ఉపాధి సిబ్బందితో గ్రామ సభలు నిర్వహించి వికసిత్ భారత్, "జిరాంజి"పథకంపై ప్రజలకు ఉపాధికూలీలకు అవగాహన కల్పించారు.. అనంతరం ఎంపీడీఓ జిలాని భాష మాట్లాడుతూ.. ప్రభుత్వం ఉపాధి కూలీల సంక్షేమమే ధ్యేయంగా పని దినాలను125లకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అయితే ఉపాధి పనులకు వెళ్లలేని కుటుంబాలకు జాబ్ కార్డులను రద్దు పరిచి నిత్యం ఉపాధి పనులకు వెళ్లి జీవనం సాగిస్తున్న కుటుంబాలకు ప్రభుత్వం మంచి ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొంది కావున ప్రతి ఒక్కరూ వికసిత్ భారత్ "జిరాంజి"పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# వార్త క్యాలెండర్ ను ఆవిష్కరించిన రెవెన్యూ సిబ్బంది


వార్త క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న డిప్యూటీ తహాశీల్దార్ మరియు సిబ్బంది

గుమ్మఘట్ట జనవరి 5 ప్రభాతవార్త

తెలుగు జాతీయ దినపత్రిక వార్త క్యాలెండర్ ను సోమవారం మండల పరిధిలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ విజయలక్ష్మి వార్త విలేఖరి వీఆర్వోలు మరియు రెవిన్యూ సిబ్బంది చేతుల మీదుగా సోమవారం క్యాలెండర్లను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమాచారం అందిస్తున్నటువంటి జాతీయ దినపత్రిక వార్త పత్రిక నిజాన్ని నిర్భయంగా ప్రచురించే వార్తపత్రిక అనితెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ విజయలక్ష్మి, వీఆర్వోలు రుద్రమని,రమేష్, మహేష్,రుద్రముని, గంగమ్మ, మంజునాథ, మాంతేష్, నరసింహులు, కుమార్ పాల్గొన్నారు.

# కిరాణా దుకాణానికి నిప్పంటించిన దుండగులు

కంబదూరు, డిసెంబర్ 5, ప్రభాతవార్త


కిరాణా దుకాణం దగ్ధమైన దృశ్యం (ఇన్ సెట్)లో మీడియాతో మాట్లాడుతున్న బాధిత మహిళ

మండలంలోని అండేపల్లి గ్రామంలో సోమవారం తెల్లవారుజామున వెంకటమ్మ అనే మహిళకు చెందిన కిరాణా దుకాణం దగ్ధమైంది. దుకాణంలో ఉన్న సామాగ్రితో పాటు సరుకులన్నీ కాలిపోయాయి.రూ.50 వేలకు పైగా ఆస్తి నష్టం జరిగిందని బాధిత మహిళ మీడియాకు తెలియజేశారు. గుర్తుతెలియని వ్యక్తులు ఉద్దేశపూర్వకంగానే దుకాణానికి నిప్పంటించి ఉంటారని బాధిత మహిళ తెలిపారు. ఈ మేరకు వారు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

# నేడు రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ

చిలమత్తూరు, జనవరి 5 ప్రభాతవార్త

చిలమత్తూరు మండలం మొరసలపల్లి గ్రామ పంచాయతీ ఎస్.ముద్దిరెడ్డిపల్లి గ్రామంలో ఎర్రసింగేపల్లి రెవెన్యూ గ్రామానికి చెందిన రైతులకు మంగళవారం పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు టిడిపి మండల కన్వీనర్ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు రైతులకు పట్టాదారుపాసుపుస్తకాలను పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు హాజరు కావాలని ఆయన కోరారు.

# సమస్యల పరిష్కారానికి టోల్ ఫ్రీ నెంబర్

**టోల్ ఫ్రీ నెంబర్ ఇదే 1800 425 2633**

హిందూపురం జనవరి 05 ప్రభాతవార్త

హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని సమస్యల పరిష్కారానికి ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ ఆవిష్కరించినట్లు హిందూపురం మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని వీధిలైట్లు, పారిశుద్ధం, త్రాగునీటి సరఫరా, చెత్త సేకరణ, పారిశుధ్య నిర్వహణ, ఇతర పురపాలక సంఘం సేవలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే 1800 425 2633 నెంబర్కు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల లోపు పని దినాలలో సంప్రదించాలని తెలిపారు. ప్రజలు కార్యాలయానికి నేరుగా రాకుండా టోల్ ఫ్రీ నెంబర్ కు సమస్య తెలిపిన వెంటనే మీ ఫిర్యాదును సంబంధిత విభాగానికి వెంటనే చేరవేయడం జరుగుతుంది. ప్రజలు తెలిపిన సమస్యలను నిర్దిష్ట సమయంలో పరిష్కరించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తెలిపారు.

# చదరంగంలో విద్యార్థి ప్రతిభ

హిందూపురం టౌన్ జనవరి 05 ప్రభాతవార్త


సాయి ఈశ్వర్

హిందూపురం పట్టణంలోని ముకడిపేటకు చెందిన వ్యాపారి హర్ష దంపతుల కుమారుడు సాయి ఈశ్వర్ చదరంగం పోటీలలో అంతర్జాతీయ రైటింగ్ సాధించాడు. సాయి ఈశ్వర్ పట్టణంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్నాడు చదువుతోపాటు మరేదైనా సాధించాలనే తపనతో చదరంగాన్ని ఎంచుకున్నాడు, చదరంగంలో శిక్షణ తీసుకుని డిసెంబర్ మాసంలో కర్నూలు బిలో 1800 క్లాసిక్ గవర్నమెంట్ నన్ను రేటింగ్ సాధించి క్లాసిక్ లో ఈ,ఎల్,ఓ లో 1569 రేటింగ్ సాధించాడు. అదేవిధంగా తుమకూరు, బెంగళూరులో జరిగిన కలాంద్రపన మ్యాజిక్ స్వేర్, ఇంటర్నేషనల్ రాబిట్ టోర్నమెంట్ లో పాల్గొని ఈ,ఎల్,ఓ 1410 రైటింగ్ సాధించినట్లు తల్లిదండ్రులు తెలిపారు. విద్యార్థి సాయి ఈశ్వర్ ఇంతటి విజయానికి సహకరించిన కోచ్ గోపీనాథ్, తదితరులకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. రోజుకి నాలుగు గంటలు ఆన్లైన్లో సాధన చేయడం వల్ల ఇంతటి విజయం సాధ్యమైందని, గ్రాండ్ మాస్టర్ అవ్వడమే నా లక్ష్యమని సాయి ఈశ్వర్ తెలిపారు.

# స్వచ్ఛ పంచాయతీగా తీర్చిదిద్దుదాం

హిందూపురం టౌన్ జనవరి 05 ప్రభాతవార్త


గ్రామ సభలో పాల్గొన్న పంచాయతీ కార్యదర్శి సతీష్, సర్పంచ్, తదితరులు

హిందూపురం మండలంలోని గొల్ల పురం గ్రామపంచాయతీని అందరం కలిసి స్వచ్ఛ పంచాయతీగా తీర్చిదిద్దుదామని సర్పంచ్ దేవరాజు, పంచాయతీ కార్యదర్శి సతీష్ కుమార్ అన్నారు. సోమవారం గ్రామపంచాయతీ కేంద్రంలోనీ పంచాయతీ వికాసిత్ భారత్స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమాలపై గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో సర్పంచ్ దేవరాజు, పంచాయతీ కార్యదర్శి సతీష్కుమార్లు మాట్లాడుతూ పంచాయతీపరిధిలోని ప్రజలందరూ పరిశుభ్రతను పాటించాలని, చెత్త రోడ్లపై వేయకుండా చట్ట సేకరణ వాహనాలకు అందించాలని తెలిపారు. పంచాయతీ పరిధిలోని ఆయా గ్రామాలలో ప్రతి ఒక్కరు పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీజెడ్పిటిసి ఆదినారాయణ, వార్డు మెంబర్లు, పంచాయతీ ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# బాధ్యతగా వ్యవహరిస్తా అంకితభావంతో పనిచేస్తా

డి.హిరేహాళ్ జనవరి 5 ప్రభాతవార్త


మాట్లాడుతున్న ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి

ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పదవిని హోదాగా భావించకుండా బాధ్యతగా వ్యవహరిస్తూ అంకితభావంతో అందరితో కలిసి ముందుకు వెళ్తానని జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన జి.మోహన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం డి.హిరేహాళ్ మండల కేంద్రంలో ఆయన ప్రకటన విడుదలచేసి విలేకరులతో మాట్లాడుతూ జిల్లా ఏపీటీఎఫ్ ఉపాధ్యక్షుడి పదవి నుండి నాపై నమ్మకం ఉంచి జిల్లా ప్రధాన కార్యదర్శి పదవికి జరిగిన పోటీలో తనకు మద్దతు నుంచి గెలిపించి తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని ఆయన చెప్పారు. జిల్లా కేంద్రంలో ఏపీటీఎఫ్ సంఘం శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఎన్నికల్లో తన విజయానికి సహకరించి చేయూతనిచ్చిన సంఘం కార్యకర్తలకు, మిత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు ఈ పదవిని హోదా కంటే ముందు భాధ్యతగా భావిస్తానని, అందరికి అందుబాటులో ఉంటూ రాబోవు రోజుల్లో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కు రాజీ లేని పోరాటం చేస్తానని ఆయన తెలిపారు. సంఘంలోని అందరిని కలుపుకొని పని చేస్తానని, సోదరసంఘాల సహకారం కూడా తీసుకొని ఉపాధ్యాయ, ఉద్యోగుల సంక్షేమంకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన చెప్పారు.

# వికసిత్ భారత్ జీ రామ్ జీ పథకంపై గ్రామసభ

కంబదూరు, డిసెంబర్ 5, ప్రభాతవార్త

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ జీ రామ్ జీ అనే పేరు మార్చడంతో కంబదూరు మండల కేంద్రంలోని సచివాలయం వద్ద సర్పంచ్ పద్మావతమ్మ అధ్యక్షతన సోమవారం గ్రామసభ నిర్వహించారు. గ్రామ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన జడ్పీ సీఈవో శివశంకర్ మాట్లాడుతూ గతంలో 100 రోజులుగా ఉన్న ఉపాధి హామీ పనిదినాలను కేంద్ర ప్రభుత్వం 125 రోజులకు పెంచిందని ప్రజలకు తెలియజేశారు. ప్రజలంతా గ్రామాల్లోని వీధులను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నీటి భద్రత, మౌలిక సదుపాయాలు, రహదారుల అనుసంధానం, గ్రామ పంచాయతీల అభివృద్ధితో పాటు పారిశుధ్య నిర్వహణ కోసం ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సూర్యనారాయణ, ఏపీఎం రాజశేఖర్, ఏపీఓ శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శులు, తదితర అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.


గ్రామసభ నిర్వహిస్తున్న అధికారులు

# గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలీలందరూ భాగస్వాములు కావాలి

లేపాక్షి, జనవరి 5 ప్రభాతవార్త


సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

లేపాక్షి మండల పరిధిలో నిర్వహించే ఉపాధి హామీ పథకం పనుల్లో కూలీలందరూ భాగస్వాములు కావాలని డిడిఓ రాజశేఖర్, ఏపిడి శివానంద పేర్కొన్నారు. మండల కేంద్రమైన లేపాక్షిలో ఉపాధి హామీ పనులపై సోమవారం సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డిడిఓ రాజశేఖర్, ఏపిడి శివానందనాయక్, ఎంపిడిఓ శ్రీనివాసులు మాట్లాడుతూ రైతు కూలీలు ఉపాధి హామీ పథకంలో విధిగా భాగస్వాములు కావాలన్నారు. గతంలో కంటే ఇప్పుడు కూలీలు కూడా పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరు నూతన జాబ్ కార్డులను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసులు, సర్పంచు ఆదినారాయణ, కార్యదర్శి నాగరాజు, టిడిపి నాయకులు సూర్యప్రకాష్, జనసేన మండల కన్వీనర్ బాలాజీ, గలిబిపల్లి శివశంకర్, వికసిత భారత్ రోజ్ గర్ సిబ్బంది, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని యదావిధిగా కొనసాగించాలి

**-గ్రామసభలో వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్**

చిలమత్తూరు. జనవరి 5 ప్రభాతవార్త


వినతిపత్రం అందచేస్తున్న నాయకులు

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యదావిధిగా కొనసాగించాలని కోరుతూ సోమవారం చిలమత్తూరు, కోడూరు సచివాలయాల్లో నిర్వహించిన గ్రామసభల్లో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వినతిపత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా చిలమత్తూరు పంచాయతీ సర్పంచు సంధ్య, సెక్రెటరీ సావిత్రి, కోడూరు పంచాయతీ సర్పంచు మురళీమోహన్లకు వినతిపత్రాలను అందజేశారు. గ్రామసభలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ఫిరంగి ప్రవీణ్కుమార్ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నూతనంగా పెట్టిన పేరును తొలగించి యదావిధిగా మహాత్మాగాంధీ పేరు కొనసాగించాలని డిమాండ్ చేశారు. పేదలకు పట్టెడు అన్నం పెట్టే ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలు తక్షణమే ఆపాలని కోరారు. అదేవిధంగా సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలి, రోజుకు 600 రూపాయల వేతనం చెల్లించాలని, పెండింగ్లో ఉన్న పాత బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు. ఉపాధి హామీ పథకానికి రెండు లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామీణ పేదలు, వ్యవసాయ కార్మికుల జీవనాధారమైన ఈ పథకాన్ని కాపాడుకోవడానికి ఐక్య పోరాటం అవసరమని నాయకులు పిలుపునిచ్చారు.

**పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు చెల్లించాలి :**

మండలంలోని కోడూరు గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని సిఐటియు కార్మిక సంఘం నాయకులు వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కోడూరు గ్రామ పంచాయతీ సర్పంచు, కార్యదర్శికి వినతిపత్రం అందచేశారు. కోడూరు మేజర్ పంచాయతీలో మొత్తం 22 మంది పారిశుద్ధ్య కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని, అయితే గత నాలుగు నెలలుగా వారికి జీతాలు చెల్లించలేదని తెలిపారు. జీతాలు అందక కుటుంబ పోషణ భారంగా మారి కార్మికులు అప్పులపాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పెండింగ్ జీతాలను విడుదల చేసి కార్మికులను ఆదుకోవాలని సిఐటియు నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, సుధాకర్, మంజునాథ్, నారాయణప్ప, అశ్వత్థరెడ్డి, నరసింహ, నాగప్ప, లక్ష్మీనారయణప్ప, తదితరులు పాల్గొన్నారు.

# నాడు అధ్వానంగా... నేడు అభివృద్ధితో హంగులు...

**పశు వైద్యశాల రూప రేఖలు మార్చేశారు..!**








ధర్మవరం రూరల్ డిసెంబర్ 5 ప్రభాతవార్త

ధర్మవరం మండలం చింతలపల్లి గ్రామంలో ఉన్న మండల పశు వైద్యశాల అధ్వానంగా ఉండేది. ఆ వైద్యశాలకు విధులు నిర్వహించడానికి విచ్చేసిన వైద్యులు శేఖర్ రాకతో పశువైద్యశాల రూపు రేఖలు మార్చేశారు. .. నాడు అధ్వానం... ఈ వైద్యశాల పరిధిలో 20 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వైద్య సేవలు అందుకోవడానికి పశువులను తీసుకొచ్చిన సమయంలో వైద్యశాల శిథిలావస్థితిగా ఉండేది. బదిలీపై విచ్చేసిన వైద్యుల శేఖర్ కృషితో అధ్వానంగా ఉన్న పశువైద్యశాలను మండల పరిషత్ అధికారి సాయి మనోహర్ మూడు లక్షలు గ్రాండ్ మంజూరు చేయడంతో భవనాన్ని మరమ్మతులు చేయించి ఒక రూపాన్ని నింపారు. కార్యాలయం చుట్టూ మొక్కలు నాటి వాటికి నీటి సౌకర్యం కోసం డ్రిప్పు సరఫరా ఏర్పాటు చేశారు. పశువులు వైద్య సేవలు అందుకోవడానికి రైతన్నల వచ్చినప్పుడు వారికి సరైన సౌకర్యాలు లేకపోయేవి ఇప్పుడు రైతన్నలకు మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేశారు. .. ఈ ఆసుపత్రి పరిధిలో ఉన్న మూగజీవాల సం ధర్మవరం మండలంలోని 20 గ్రామ పంచాయతీలలో పశు వైద్యాధికారుల 20202024 ఏడాది గణాంకాల లెక్క ప్రకారం పాడి పశువులు 7735, గేదెలు 2753, గొర్రెలు 1,37,172, మేకలు 11,974 లు ఉన్నాయి. వీటికి నీటివస్తే కల్పించాలని భావంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నీటి తొట్టెలు నిర్మాణానికి శ్రీకారం చుట్టి నిధులు మంజూరు చేశారు. అందరి సహకారం అభివృద్ధి: శేఖర్, పశువైద్యాధికారి... మండల పరిషత్ అధికారి సాయి మనోహర్, ప్రజా ప్రతినిధుల సహకారంతో పశువైద్యశాలను అభివృద్ధి చేయడం జరిగింది. రైతులకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాము.

# విద్యుత్ చార్జీల తగ్గింపు కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

**- కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకటశివుడుయాదవ్**

గుత్తి, జనవరి 5 ప్రభాతవార్త


కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ మాట్లాడుతున్న దృశ్యం

దేశ చరిత్రలోనే తొలిసారిగా విద్యుత్ ఛార్జీలను తగ్గించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడుయాదవ్ స్పష్టం చేశారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేనప్పటికీ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విద్యుత్ చార్జీల భారం తగ్గించేందుకై ఈ నిర్ణయం తీసుకున్నారని ఆయన తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ వ్యవస్థ ఆర్థిక ఒత్తిడి తదితర గంధరగోళాన్ని సృష్టించారని విమర్శించారు. గతంలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి 32 వేల కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై జగన్ మోపాడని విమర్శించారు. విద్యుత్ చార్జీలు యూనిట్కు 13 పైసలు, ఆక్వా రైతులకు యూనిట్కు రూపాయి 50 పైసలు తగ్గించే నిర్ణయం ప్రభుత్వ తీసుకుందని ఆయన వెల్లడించారు. ప్రజలకు ఆర్థికంగా చేయూత ఇచ్చే సోలార్ పవర్కు రాయితీ ఇస్తూ తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కార్మికులను జీతాలు చెల్లించలేని దుస్థితిలో ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ..!

- రెండు నెలలుగా జీతాలివ్వకపోతే ఏం తినాలి..ఎలా బ్రతకాలంటున్న కార్మికులు
- ఎంపీడీవో, జీఎస్డబ్ల్యూవో డిప్యూటీ ఎంపీడీవో ముందు కార్మికుల ఆవేదన
- ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీలో జనరల్ ఫండ్ ఖాళీ కావడంతో దుస్థితి
- 98 మంది ఉద్యోగులకు జీతాలు ఇవ్వాలంటే నెలకు రూ.8 లక్షలు అవసరం
- భవన నిర్మాణాల అనుమతులు పంచాయతీ నుండి మినహాయింపే కారణమా?






ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం, ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్కు సమస్యలు చెప్పుకొంటున్న పారిశుద్ధ్య కార్మికులు, మేస్త్రీలు

ఉరవకొండ, జనవరి 5 ప్రభాతవార్త

రెండు నెలలుగా జీతాలివ్వకపోతే తాము ఏం తినాలి, ఎలా బ్రతకాలని ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ కార్మికులుఅవేదనవ్యక్తం చేశారు. పంచాయతీలో వివిధ విభాగాల్లో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కింద పనిచేసే కార్మికులకు గత ఏడాది నవంబర్, డిసెంబరు నెలలకు సంబంధించి జీతాలుచెల్లించలేదు. దీంతోసోమవారం పంచాయతీకార్యాలయంలో జరిగినగ్రామసభ అనంతరం అక్కడికివచ్చిన ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్, జీఎస్డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎంపీడీవో, మేజర్ పంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శి షేక్ మహమ్మద్ రఫీ ముందు కార్మికులు తమ గోడు వెల్లబోసుకున్నారు. కార్మికులకు జీతాలు ఇవ్వడానికిగాను గ్రామ పంచాయతీలో జనరల్ ఫండ్ (సాధారణ నిధులు) ఖాతాలో ఒక్కపైసా బ్యాలెన్స్ లేకపోవడమే ఇందుకు కారణమని తెలుస్తోంది.

వివరాల్లోకి వెళితే...ఎప్పుడూ జనరల్ ఫండ్ దాదాపు కోటి రూపాయలకు తగ్గకుండా నిలువ ఉండే ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీలో కార్మికులకు జీతాలు ఇవ్వడానికి ఒక్క రూపాయి కూడా ఖాతాలో నిధులు నిలువలేని పరిస్థితులు నేడు నెలకొన్నాయి. దీంతో గత ఏడాది నవంబరు, డిసెంబరు నెలలకు సంబంధించి కార్మికులకు జీతాలు అందకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఉరవకొండ మేజర్ పంచాయతీలో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కింద పారిశుద్ధ్య కార్మికులు, శానిటరీ మేస్త్రీలు, బిల్లు కలెక్టర్లు, ట్రాక్టర్లడ్రైవర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, గ్రీన్ అంబాసిడర్లు ఇతరత్రా ఉద్యోగులకు 98 మంది పని చేస్తున్నారు. వారికి ఒక నెల జీతాలు చెల్లించాలంటే 8 లక్షల రూపాయల వరకు అవసరమని తెలుస్తుండగా జనరల్ ఫండ్ ఖాతాలో ఒక్క పైసా కూడా నిధులు నిలువ లేకపోవడంతో వారికి జీతాలు చెల్లించలేదని తెలుస్తోంది. పంచాయతీ జనరల్ ఫండ్లో ఉన్న నిధులన్నింటినీ ఎలాంటి ముందుచూపు లేకుండా పంచాయతీ పరిధిలో వివిధ పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడంతోనే ఈ దుస్థితి నెలకొందని తెలుస్తోంది. అంతే కాకుండా ఇటీవలి కాలంలో భవన నిర్మాణాలకు అనుమతులు ఇచ్చే అధికారాన్ని పంచాయతీల నుండి మినహాయించి అహుడా పరిధిలోకి తీసుకురావడం కూడా ఒక కారణమని సమాచారం. ఇదివరకు భవననిర్మాణాలకు పంచాయతీలోనే అనుమతులు ఇస్తూ ఫీజును వసూళు చేసి జనరల్ ఫండ్లో జమ చేసేవారని ఇప్పుడు ఆ పరిస్థితులు లేకపోవడంతో పంచాయతీకు గణనీయంగా ఆదాయం తగ్గిందని తెలుస్తోంది. అంతే కాకుండా ఇంటి గుత్తలు సైతం ఇప్పుడు నేరుగా ఆన్లైన్ ద్వారా జమ చేయిస్తుండటంతో మేజర్ పంచాయతీలో పనిచేసే కార్మికులకు జీతాలు ఇవ్వడానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. నూతనసంవత్సరంలో ప్రారంభంలోనే జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నామని, ఇప్పుడు సంక్రాంతి పండుగ, ఆపై వివిధ ఉత్సవాలు జరుగనున్నాయని పండుగల పూట కూడా తాము కష్టాలు పడాల్సి వస్తోందని కార్మికులు ఎంపీడీవో బి.వి.రవి ప్రసాద్, జీఎస్డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎంపీడీవో, మేజర్ పంచాయతీ ఇంచార్స్ కాద్యదర్శి షేక్ మహమ్మద్ రఫీ ముందు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


పంచాయతీ కార్యదర్శి, జీఎస్డబ్ల్యూవో డిప్యూటీ ఎంపీడీవో షేక్ మహమ్మద్ రఫీతో గోడు వెల్లబోసుకొంటున్న కార్మికులు

**పంచాయతీ కార్యదర్శి వివరణ :** ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి, జీఎస్డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎంపీడీవో షేక్ మహమ్మద్ రఫీ 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ ఇప్పుడు కార్మికులకు ఒక నెల జీతాలు ఇవ్వడానికి అతికష్టం మీద 8 లక్షల రూపాయలు సిద్ధం చేశామన్నారు. కార్మికులు పెండింగ్లో ఉన్న రెండు నెలల జీతాలు అడుగుతున్నారని మరింత సమయం తీసుకొని వారికి రెండు నెలల జీతాలు అందించడానికి చర్యలు తీసుకుంటామన్నారు.

## పీ.వి.కె.కె. ఐటీలో అక్రిడిటేషన్ విజయ పరంపర కొనసాగింపు

### - సివిల్, ఈసీఈ విభాగాలకు తాజా గుర్తింపు
### - ఐదు విభాగాలకు ఎన్‌బిఎ అక్రిడిటేషన్ సాధించిన కళాశాల



ఎన్‌బిఎ అక్రిడిటేషన్స్ వచ్చిన సందర్భంగా సంబరాలు చేసుకుంటున్న దృశ్యాలు



అనంతపురం, జనవరి 5 ప్రభాతవార్త బ్యూరో

స్థానిక రుద్రంపేట, అనంతపురం. ప్రతిష్టాత్మక విద్యాసంస్థ పీ.వి.కె.కె. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (పివికెకెఐటి) నాణ్యమైన సాంకేతిక విద్యలో మరో ముఖ్యమైన ఘనతను సాధించింది. ఇప్పటికే మెకానికల్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ (ఇఇఇ), కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సిఎస్ఈ) విభాగాలకు నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ (ఎన్‌బిఎ) గుర్తింపు పొందిన ఈ కళాశాల, తాజాగా సివిల్ ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఇసిఇ) విభాగాలకు కూడా ఎన్‌బిఎ అక్రిడిటేషన్ పొందింది. ఇదితో పీవీకేకే ఐటీ కళాశాలలో మొత్తం ఐదు ఇంజినీరింగ్ విభాగాలు ఎన్‌బిఎ అక్రిడిటేషన్ కలిగినవిగా నిలిచాయి. ఇది కళాశాలలో అమలవుతున్న ఫలితాల ఆధారిత బోధన విధానం (ఔట్ కం బోధన విధానం), ఆధునిక ల్యాబ్ సదుపాయాలు, పరిశ్రమలతో అనుసంధానం, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలకు గట్టి గుర్తింపుగా నిలుస్తోంది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డా.కిషోర్ పల్లె మాట్లాడుతూ..పీవీకేకే ఐటీ ప్రారంభం నుంచే నాణ్యమైన విద్యనే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఇప్పటికే మూడు విభాగాలకు వచ్చిన ఎన్‌బిఎ గుర్తిం పుకు కొనసాగింపుగా సివిల్, ఈసీఈ విభాగాలకు కూడా ఈ ప్రతిష్టాత్మక అక్రిడిటేషన్ రావడం గర్వకారణం అన్నారు. ఇది విద్యార్థుల భవిష్యత్తును మరింత బలపరుస్తుంది" అని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.బండి రమే ష్ బాబు మాట్లాడుతూ.. ఎన్‌బిఎ ప్రమాణాలకు అనుగుణంగా అకడమిక్ ప్రణాళికలు, బోధనా విధానాలు, ల్యాబ్ మౌలిక వసతులు, పరిశోధన కార్యక్రమాలను నిరంతరం అభివృద్ధి చేస్తూ వస్తున్నాం. ఈ గుర్తింపు విద్యా ర్థులకు జాతీయ స్థాయిలో అవకాశా లను విస్తరి ంచే దిశగా కీలకమైనది" అని పేర్కొన్నారు. ఈసీఈ విభాగాధి పతి, వైస్ ప్రిన్సి పాల్ డా.దీప్తి జోర్దానా మాట్లాడుతూ.. విభాగ స్థాయిలో అధ్యాపకులు, విద్యా ర్థులు కలిసి చేసిన అకడమిక్ కృషికి ఇది గొప్ప గుర్తింపు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యా ర్థులను తీర్చిదిద్దడమే మా లక్ష్యం" అని తెలిపారు. సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి రాజేష్ మాట్లాడుతూ.. సివిల్ విభాగానికి ఎన్‌బిఎ అక్రిడిటేషన్ రావడం ద్వారా విద్యార్థులకు ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు మరింత మెరుగ వుతాయి. నాణ్యతతో కూడిన బోధన కొనసాగిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజ యాలు సాధిస్తాం" అని అన్నారు. ఈ తాజా ఎన్‌బిఎ అక్రిడిటే షన్‌తో పీవీకేకే ఐటీ కళాశాల ప్రాంతీయంగా మాత్రమే కాకుండా రాష్ట్ర, జాతీయ స్థాయి లోనూ తన అకడమిక్ ప్రతిష్టను మరింత పటిష్టం చేసుకుంది. ఈ కార్యక్ర మంలో కళాశాల ప్రత్యేక అధికారి ప్రొఫెసర్ శ్రీనివాసులురెడ్డి, యాజ మాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, డీన్ డా.సంతోష్ కుమార్ రెడ్డి, ఏవో మనోహర్ రెడ్డి, అనురాగ్ రెడ్డి, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

### రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ఆగిపోవడానికి కారణం ముమ్మాటికి జగన్ రెడ్డే కారణం - రాయలసీమ గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్, వైసీపీ నేతలకు లేదు - ఎన్జీటీ, కేంద్రం చర్యలు, జగన్ అహంకారం వల్లే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ఆగిపోయింది - ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు



ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఫైల్ ఫోటో

మడకశిర టౌన్ జనవరి 5 ప్రభాతవార్త.

రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూటమి ప్రభుత్వానికి, చంద్రబాబుగారికి వ్యతిరేకంగా అసెంబ్లీ సాక్షిగా చేసిన వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు సత్యసాయిజిల్లా టీడీపీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు డిమాండ్ చేశారు. రాయలసీమలో ప్రతి ఎకరానికి నీళ్లు ఇవ్వాలనే సంకల్పంతో అనునిత్యం తపించేటువంటి విజనరీ లీడర్, రాయలసీమ అభివృద్ధి ప్రధాత, ముఖ్యమంత్రి చంద్రబాబు కి వ్యతిరేకంగా రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. సోమవారం ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు,ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు మాట్లాడుతూ:రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ఆగిపోవడానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు కి ఎలాంటి సంబంధం లేదు. ఎందుకంటే జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉండగా ఈ లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణానికి అవసరమైన అనుమతులను తీసుకోలేదు. దీంతో తెలంగాణ ప్రభుత్వం నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్(ఎన్జీటీ) కేంద్ర ప్రభుత్వాన్ని ఆశ్రయించింది. ఈ కేసులను విచారించిన ఎన్జీటీ మరియు కేంద్ర ప్రభుత్వం రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను నిలిపివేసింది. ఈ విషయాన్ని రేవంత్ రెడ్డి తన రాజకీయ స్వలాభం కోసం, తన గొప్పతనాన్ని చెప్పుకోవడం కోసం చేసిన ప్రయత్నం పూర్తిగా చంద్రబాబు ప్రతిష్టను దెబ్బతీసేలా ఉన్నాయి. ఇది ఏమాత్రం సమం జసం కాదు. రాయలసీమలోని చివరి భాగం వరకు కృష్ణా జలాలను తీసుకొచ్చిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు . ఈరోజు రాయలసీమ సస్యశ్యామలంగా ఉందంటే దానికి కారణం తెలుగుదేశం ప్రభు త్వం. అన్న ఎన్టీఆర్, చంద్రబాబు రాయల సీమ కోసం హంద్రీనీవా, సుజల స్రవంతిని తీసుకొచ్చారు. అలాగే రాయలసీమకు తాగు, సాగు నీటి ప్రాజెక్టులు తెచ్చిన ఘన త చంద్రబాబుగారిది. జగన్మోహన్‌రెడ్డి తన ఐదేళ్ల పాలనలో రాయలసీమ నీటి ప్రాజె క్టులకు చేసింది శూన్యం. జగన్మోహన్ రెడ్డి రాయలసీమ ద్రోహిగా చరిత్ర హీనుడిగా మిగిలిపోతాడు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు తన అహంకారం వల్లే ఆగిపోయిందని తెలిసినా జగన్మో హన్ రెడ్డి ఆ నింద తనపైకి రాకుండా ఉండాలనే దురుద్దేశంతో బ్లూ మీడియాలో చంద్రబాబు గారిపై, కూటమి ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నారు. దీన్ని తెలుగుదేశంపార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా వాస్తవాలు తెలుసుకోవాలని, చంద్రబాబు కి వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాను అని ఎం.ఎస్.రాజు అన్నారు.

## స్వలాభం రాజకీయ లాభం కోసం రైతుల హక్కులను తాకట్టు పెడుతున్న చంద్రబాబు

### - మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి విమర్శ



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

అనంతపురం సిటీ, జనవరి 5 ప్రభాతవార్త

తన స్వలాభం, రాజకీయ లాభం కోసం ఆంధ్రప్రదేశ్ రైతుల హక్కులను చంద్రబాబునాయుడు తాకట్టు పెడుతున్నారని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి విమర్శించారు. జిల్లా వైసిపి కార్యాలయంలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తాను తన పలుకుబడిన వినియోగించి చంద్రబాబునాయుడుపై ఒత్తిడి తీసుకొచ్చి రాయ లసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు ఆపేశామని చెప్పారని గర్వంగా చెప్పుకు న్నారన్నారు. చంద్రబాబు అసమర్థతవల్ల రాయలసీమ రైతాంగానికి తీరని అన్యాయం జరుగుతోందని ఆయన విమర్శించారు. గతంలో కెసిఆర్ సిఎంగా ఉన్నప్పుడు పాలమూరు రంగారెడ్డి, దిండి, ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి రోజుకు 2 టీఎంసీల నీటిని తరలించే పనులు చేపట్టినా ఓటుకు నోటు కేసు వల్ల చంద్రబాబునాయుడు నోరు విప్పలేక పోయారని ఆయన విమర్శిం చారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి స్థాయిలో కేంద్ర నిధులతో నిర్మించా లని విభజన చట్టంలో హక్కు ఉన్నా తన కమిషన్ల కోసం ప్రాజెక్టులను తానే నిర్మిస్తానని తీసుకోవడం వల్ల ప్రాజెక్టు ఎలా నిలిచిపోయిందో అందరికీ తెలు సునని పేర్కొన్నారు. అదే విధంగా ఢిల్లీతలో చక్రం తిప్పుతానని చంద్రబాబు హయాంలో కర్ణాటక రాష్ట్రం ఆల్‌మట్టి డ్యాం ఎత్తును పెంచుతున్నా చంద్రబాబునాయుడు కనీసం నోరు మెదపలేక పోయారని దీని వల్ల శ్రీశైలం డ్యాంకు కృష్ణ నది నీరు వచ్చే పరిస్థితి లేకుండా పోయిందని ఆయన మండి పడ్డారు. అదే విధంగా పోతిరెడ్డి పాడు ప్రాజెక్టు నుంచి 100 టీఎంసీల నీటిని తీసుకునే హక్కు ఉన్నా 2020 నుంచి 2022 వరకు మూడేళ్ల మినహా ఏ సంవత్స రంలోనూ 40 టీఎంసీలకు మించి నీటిని తీసుకోలేక పోయారన్నారు. వరుణ దేవుడు కరుణిస్తే తప్పా రాయలసీమ ప్రాంతంలో పంటలు పండవని, ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి అయినా వరుణ దేవుడు కరునిస్తే తప్పా పోతిరెడ్డి పాడు ప్రాజెక్టు నుంచి పూర్తి సామర్థ్యంతో నీటిని తీసుకోలేని పరిస్థితుల్లో ఉన్నామన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రేవంత్‌రెడ్డితో కుమ్మక్కై రాయలసీమ ఎత్తి పోతల పథకాన్ని చంద్రబాబునాయుడు ఆపే చర్యలను ఖండిస్తున్నామన్నారు. రాయలసీమ ప్రాంత రైతుల తరుపున ఉద్యమించాల్సి న పరిస్థితి ఏర్పడిందని, టీడీపీ ఎమ్మెల్యేలు రాజీనామాలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

## మన పల్లె మన నీరులో యుద్ధ ప్రాతిపదికన పనులు జరగాలి

### ప్రభుత్వ పథకాల అమలులో అలసత్వం వద్దు - జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్



వీడియో కాన్ఫరెన్సో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, జెసి

పుట్టపర్తి, జనవరి 5 , ప్రభాతవార్త

గ్రామ స్థాయిలో భూగర్భ జల సంరక్షణ, తాగునీటి స్థిరత్వం మరియు సాగునీటి అభివృద్ధిపై దృష్టి సారిస్తూ, జిల్లా వ్యాప్తంగా ఖీమన పల్లె మన నీరులో ఖీ యుద్ధ ప్రాతిపదికన ఫారంపాండ్లు, ట్రెంచ్ లు నిర్మించాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం నుంచి మన పల్లె-మన నీరు, ఏపీఎఫ్ఆర్ఎస్ హాజరు, ఐగాట్ కర్మయోగి, కీపర్ఫామెన్స్ ఇండికేటర్లు, గ్రామ గ్రీనింగ్, లేబర్ బడ్జెట్ సాధన, సగటు వేతన రేటు, ప్లాంటేషన్, హెచ్ఎన్ఎస్ఎస్ ద్వారా నీరు అందించగల ట్యాంకుల స్థితి, బ్యాంకు లింకేజ్ ఈ-నారి ఆన్‌లైన్, పిఎంఏవై 1.0 - ఉగాది 2026 నాటికి లక్ష్యాలు మరియు గృహాల సాధన స్థితి, వ్యక్తిగత మరుగుదొడ్లు, జిఎఫ్ ఎల్ఎన్ పై 75 రోజుల కార్యాచరణ ప్రణాళిక, పీఎంశ్రీ బడ్జెట్, ఐగాట్ కర్మయోగి 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక అపార్ అప్‌డేషన్, విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు, రెవెన్యూ పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ, పంచాయతీరాజ్, జిఎస్డబ్ల్యూఎస్ అంశాలు, బయోమెట్రిక్ హాజరు (ఇన్ అవుట్), యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే, కుటుంబ లబ్ధిదారుల నిర్వహణ సర్వే, పౌరుల ఈకేవైసీ, ఈపిటిఎస్ తదితరు అంశాలపై ఆయా శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ విస్తృతంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నీటి సంరక్షణ కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అలాగే వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అజీవిక మిషన్ (గ్రామీణ) కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని తెలిపారు. స్వర్ణ పంచాయితీ స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయాలని, సంక్రాంతి నాటికి స్వచ్ఛ సాయి జిల్లా రూపొందించేందుకు కృషి చేయాలన్నారు. అధికారులు తమ నైపుణ్యాలు పెంపొందించు కునేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఐ గాట్ కర్మ యోగి ప్లాట్‌ఫామ్‌లో తప్పని సరిగా కోర్సు లు పూర్తి చేయాలని, శిక్షణ పూర్తి చేసిన అధికారుల పనితీరు మెరుగుపడాలని సూచించారు. హౌసింగ్ శాఖలో పిఎంఏవై 1.0 కింద ఉగాది-2026 నాటికి గృహ నిర్మాణ లక్ష్యాలు పూర్తి చేయాలని, ఆర్డబ్ల్యూఎస్ ద్వారా వ్యక్తిగత, సామాజిక మరుగుదొడ్ల పనులను వేగవం తం చేయాలని ఆదేశిం చారు. ఇరిగేషన్ శాఖలో కార్యాచరణ ప్రణాళిక అమ లుపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. విద్యాశాఖలో యుడిఐఎస్ఈ అప్‌డేషన్, జిఫ్ ఎల్ఎన్ పై 75 రోజుల కార్యాచరణ ప్రణాళిక, పీఎంశ్రీ బడ్జెట్ వినియోగం, 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక, అపార్ అప్‌డేషన్‌తో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు తప్పని సరిగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ ద్వారా నూ తన పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ పురోగతిని కూడా సమీక్షించారు. అలాగే గ్రామ వార్డు సచివాలయ పరిధిలో బయోమెట్రిక్ హాజరు, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే (యు ఎఫ్ ఎస్), పౌరుల ఈకేవైసీ, ఈపిటిఎస్ అంశాల పురోగతిని సమీ క్షిం చి లోటు పాట్లు సరిదిద్దేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో వివిధ శాఖల జిల్లాఅధికారులు, ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎంపిడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, మండల స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై ఏపీ సీఎం స్పందన ఏమిటో?

### చంద్రబాబును సీమ నేతలు నిలదీయాలి మాజీ మంత్రి డాక్టర్ శైలజనాథ్



మాజీ మంత్రి డాక్టర్ శైలజనాథ్

అనంతపురం, జనవరి 5 ప్రభాతవానకత బ్యూరో

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులపై చేసిన వ్యాఖ్యల మీద ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందన ఏంటో తెలుసుకోవాలని రాష్ట్ర ప్రజలంతా ఎదురు చూస్తున్నారని మాజీ మంత్రి, శింగనమల వైసీపీ సమన్వయకర్త శైలజనాథ్ అన్నారు. వైసీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల మీద రాయలసీమ ప్రాంతానికి చెందిన అధికార కూటమి పార్టీ పార్టీ ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు తల దించుకో వాల్సి వస్తోందన్నారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో చంద్రబాబును అపర భగీరథుడిగా చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ లబ్ధి కోసం ఇలాంటి వ్యాఖ్యలు చేశారని కూటమి ప్రభుత్వ నేతలు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఎవరి లబ్ధి కోసం ఎవరు చేశారు.. విదేశాలకు కనిపించకుండా పోయిన ఏపీ ముఖ్యమంత్రి చంద్రబా బు నాయుడు సమాధానం చెప్పాలన్నారు. రాయలసీమను నిండా ముంచిన వారు సీఎం చంద్రబాబు అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పైగా ఎన్టీఆర్ తో పోలిస్తే ఆయన ఆత్మ ఘోషిస్తుందన్నారు. రాయలసీమ నుంచి అనేక ప్రాజెక్టు లను అమరావతికి తీసుకెళ్తే రాయలసీమ ప్రాంతానికి చెందిన టిడిపి నేతలు, ప్రజా ప్రతినిధులు ఒక్కరు కూడా మాట్లాడలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు చంద్రబాబును నిలదీయాలని లేకుంటే చెంపలు వేసుకొని మీ పదవులు నుంచి దిగిపోవాలని సూచించారు. మరోవైపు యల్లనూరు మండలంలో కర్రలతో దాడి కి గురైన వారే బాధితులుగా మారారని.. పోలీసులు ఏమాత్రం న్యాయబద్ధంగా వ్యవహరి ంచడం లేదని మాజీమంత్రి శైలజానాథ్ ఆందోళన వ్యక్తం చేశారు.

## పి జి ఆర్ ఎస్ కు 629 అర్జీలు వచ్చాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వీడాలి జిల్లా ఇంచార్జి కలెక్టర్ శివ్ నారాయణన్ శర్మ



ఇంచార్జ్ కలెక్టర్ శివ నారాయణన్ శర్మ

అనంతపురం కలెక్టరేట్ జనవరి 5 ప్రభాతవార్త

అర్జీలనుసకాలంలోపరిష్కరించాలని, పరిష్కార ప్రక్రియలో ఆయా శాఖల అధికారులు నిర్లక్ష్యం వీడాలనిజిల్లా ఇంచార్జి కలెక్టర్ శివ్ నారాయణన్ శర్మపేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచివివిధరకాల సమస్యలతో వచ్చి నఅర్జీదారుల నుండి జిల్లా ఇంచార్జి కలెక్టర్ తో పాటు అర్జీలనుస్వీకరించేకార్యక్రమంలో డిఆర్ఓమలోల,అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు, కళ్యాణ్ దుర్గం ఆర్డీవో వసంత బాబు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆనంద్రా మకృష్ణారెడ్డి,మల్లికార్జునుడురామ్మోహన్ ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లానలుమూలల నుండి వివిధ రకాల అర్జీలు 629 దాకా వచ్చాయి.ఈ కార్యక్రమంలోవివిధ శాఖల జిల్లా అధికారులు, అర్జీదారులుతదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీలను నాణ్యతగా పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలకు సంబంధించిన ఆడిట్ ను జిల్లా అధికారులు ప్రాధాన్యతగా పూర్తి చేయాలని, ఇందులో నాణ్యత తో కూడిన చర్యలను చేపట్టి బియాండ్ ఎస్ఎల్ఏ లేకుండా ఆయా సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ప్రతి అర్జీకి ఎండార్స్మెంట్ తప్పనిసరిగా ఇవ్వాలని ఆదేశించారు. మునిసిపల్, రెవెన్యూ, పోలీసు తదితర శాఖల లో పెండింగ్ లో ఉన్న సమస్యలను సత్వ రమే పూర్తి చేయాలని అలాగే సీఎంఓ ఎమ్మెల్యే ఎంపీ ఎమ్మెల్సీ తదితర పెండెన్సీ ఫిర్యాదు లను కూడా వెంటనే పరిష్కరిం చాలన్నారు. మండల స్థాయి అధికారులు కూడా పిజిఆర్ఎస్, రీ సర్వే పనులను ఎప్పటిక ప్పుడు పరిష్కారానికి వీలైనంతగా కృషి చేయాలన్నారు. అలాగే భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం రెవెన్యూ క్లినిక్లను నిర్వహిస్తున్నట్లు ఇన్చా ర్జి కలెక్టర్ శివ నారాయణ శర్మ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో రెవెన్యూ క్లినిక్ 2 కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని తాసిల్దార్లతో పలు విషయాలపై చర్చించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలు ఎదుర్కొంటున్న రెవిన్యూ సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఆయా మండలాలకు సంబంధించిన 22 ఏ సమస్యలు ఆర్ఓఆర్ పట్టాదారు పాసుపుస్తకాల మంజూరు రీ సర్వే తదితర అంశాలపై ప్రత్యేక దృష్టిని సారించి సర్వేయర్లు వీఆర్వోలు సమన్వయంతో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ శివ్ నారాయణన్ శర్మ సూచించారు.

## వారణాసిలో జరిగే 72వ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొననున్న నార్పల క్రీడాకారిణి - అనంత నుంచి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక



జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన వెన్నపూస యమున

అనంతపురం, జనవరి 5 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లాకు మరోసారి జాతీయ స్థాయిలో గర్వకారణంగా మారింది. నార్పల మండలం నీలితోటి పల్లి గ్రామానికి చెందిన యువ క్రీడాకారిణి వెన్నపూస యమున 72వ జాతీయ వాలీబాల్ సీనియర్ నేషనల్స్ ఛాంపియన్‌షిప్ (పురుషులు, స్త్రీలు) పోటీలకు ఎంపిక కావడం జిల్లా క్రీడా వర్గాల్లో ఆనందోత్సా హాలు నింపింది. ఈ ప్రతిష్టాత్మక పోటీలు ప్రస్తుతం జనవరి 4 నుంచి 11 వ తేదీ వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, వారణాసిలో జరగనున్నాయి.

ఈ పోటీల్లో పాల్గొనే అవకాశాన్ని సాధించడం ద్వారా వెన్న పూస యమున జాతీయ స్థాయిలో తన ప్రతిభను చాటుకోనుంది. నీలితోటి పల్లి గ్రామానికి చెందిన వెన్నపూస చంద్రశేఖర్ రెడ్డి కుమార్తె అయిన యమున చదువుతోపాటు క్రీడల్లో కూడా కష్టపడి సాధన చేస్తూ వాలీబాల్‌లో మంచి ప్రతిభ కనబరిచి ఈ స్థాయికి చేరుకుంది. గ్రామీణ ప్రాంతం నుంచి జాతీయ స్థాయి వరకూ ఎదగడం అనేక మంది యువతకు స్ఫూర్తిగా నిలుస్తోంది. యమున ఎంపికైన సందర్భంగా అనంతపురం జిల్లా వాలీబాల్ అసోసియేషన్ చైర్మన్ పి.సాయిప్రసాద్, ప్రెసిడెంట్ బషీర్ అహ్మద్, సెక్రటరీ వెంకటేష్, కోచ్ జబిఉల్లా (జుబేర్)లు యమున నుప్రత్యేకంగా అభినందించారు. జిల్లా సీనియర్ క్రీడాకారులు యమునకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, జాతీయ స్థాయిలో జిల్లా పేరు మరింత వెలుగులోకి తీసుకురావాలని ఆకాంక్షించారు.

## వైసీపీలా తాము విద్య, వైద్యం విషయంలో రాజకీయాలు చేయడం లేదు

### - సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే దగ్గుపాటి
### - మొత్తం 22మందికి రూ.19.49లక్షల చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే



సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం జనవరి 5 ప్రభాతవార్త

వైసీపీ ప్రభుత్వంలో విద్య, వైద్యం విషయంలో కూడా రాజకీయాలు చేశారని.. కూటమి ప్రభుత్వంలో అలాంటివి వాటికి తావు ఉండదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఆయన సోమవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. 23వ విడుతలో భాగంగా మొత్తం 22 మంది లబ్ధిదారులకు రూ.19.49 లక్షల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రికి, మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే దగ్గుపాటికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ పాలనలో కోటి రూపాయలు కూడా సీఎంఆర్ఎఫ్ ద్వారా చేయలేదన్నారు. కానీ 18నెలల కాలంలోనే 400మందికి పైగా రూ.4.25 కోట్లు అందజేసినట్టు చెప్పారు. విద్య, వైద్యం విషయంలో రాజకీయాలు ఉం డ కూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు మొదటి నుంచి చెబుతున్నారన్నారు. అందుకే తాము ఎవరికి ఏ కష్ట ం ఉందన్నా ముందుంటు న్నామన్నారు. ఈ కార్యక్రమం లో అనంత పురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, డైరెక్టర్లు పిఎల్ ఎన్ మూర్తి, బొ మ్మినేని శివ, పోతుల లక్ష్మీ నరసింహులు, పరమేశ్వ ర్, కార్పొ రేటర్ జన బలం బాబా, టిడిపి నాయకులు సాకే లక్ష్మీ నరసింహ, సాకే జయప్ప, కాయగూరల శ్రీధర్, గుర్రం నాగభూషణం, రాయల్ మధు, పొట్లూరి కేశవ నాయుడు, వన్నురప్ప, బండి కాశీ విశ్వనాథ్, జోగి రాజేంద్ర, శిరిసాల భాస్కర్, డాక్టర్ హరి, పావురాల శేఖర్, భక్తవస్తలం నాయుడు, ఈడిగ నాగభూషణం,బోయ నాగరాజు, శ్రీనివాస్ గౌడ్, పుల్లన్న, టైలర్ శ్రీన, నూర్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలలు నిర్మాణం కాకూడదన్నదే జగన్ ఉద్దేశ్యం

### - అందుకే పీపీపీ విధానాన్ని వ్యతిరేకిస్తున్నారు.. ఎమ్మెల్యే పరిటాల సునీత - 3మండలాల వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే - రూ.41మంది లబ్ధిదారులకు రూ.27లక్షల చెక్కుల అందజేత



లబ్ధిదారులతో ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు, జనవరి 5 ప్రభాతవార్త

రాష్ట్రంలో మెడికల్ కళాశాలలు నిర్మించకూడదన్నదే జగన్ రెడ్డి ఉద్దేశ్యమని.. అందుకే పీపీపీ విధానాన్ని వ్యతిరేస్తున్నారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. రాప్తాడు, ఆత్మకూరు, అనంతపురము రూరల్ మండలాలకు చెందిన 41మంది లబ్ధిదారులకు, 27 లక్షల రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆయా మండలాలు, గ్రామాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు. కష్టకాలంలో ఆదుకున్నారని.. ఎమ్మెల్యే సునీతతో పాటు ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18నెలల్లో 857మందికి ముఖ్య మంత్రి సహాయ నిది, ఎల్.ఓ.సి, చంద్రన్న భీమా ద్వారా రూ.7.50కోట్లు సాయం అందించామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఈ 18నెలల కాలంలో సీఎంఆర్ఎఫ్, ఎల్.ఓ.సి, చంద్రన్న భీమా ద్వారా 857మందికి రూ.7.50 కోట్లు మంజూరైనట్టు చెప్పారు. ఇందులో రాప్తాడు నియోజకవర్గంలో 594మందికి రూ.5.08కోట్లు మంజూరు చేసినట్టు చెప్పారు. ధర్మ వరం నియోజకవర్గంలో 246మందికి రూ.1.70కోట్ల రూపా యల చెక్కులు అందజేశామన్నారు. ఎల్ఓసీ ద్వారా 8మందికి రూ.30 లక్షలు, ప్రమాద బీమా ద్వారా మరో 9 మందికి రూ.42లక్షల సాయం అందిందన్నారు. అన్ని వర్గాలకు వైద్యం అందుబా టులో ఉండాలి.. ఎక్కడా ఎలా ంటి ఇబ్బందులు రాకూడ దన్న ఉద్దేశ్యంతో పీపీపీ మోడల్లో మెడికల్ కళాశాలల నిర్మాణం చేపడితే.. దాన్ని కుట్రపూరితంగా అడ్డుకుంటున్నారన్నారు. ఎవరైనా టెండర్లు వేసేందుకు వస్తే భవిష్యత్‌లో అరెస్ట్ చేయిస్తానని చెప్పడం చూస్తుంటే.. రాష్ట్రంలో ప్రజలకు మంచి జరగడం జగన్‌కు ఇష్టం లేనట్టు ఉందని ఎమ్మెల్యే సునీత విమర్శలు చేశారు.

## అంగనవాడి కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యాన్ని సహించను

### ఆకస్మికంగా తనిఖీలో ఎమ్మెల్యే దగ్గుపాటి హెచ్చరిక



అంగన్వాడి సెంటర్ ను తనిఖీ చేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం జనవరి 5 ప్రభాతవార్త

అంగన్వాడీ కేంద్రాల్లో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలోని సంఘమిత్ర కాలనీలో ఉన్న మారుతీనగర్2 అంగన్వాడీ కేంద్రాన్ని ఆయన సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడి కార్యకర్త, ఆయాతో పాటు చిన్నారుల హాజరు శాతం, రికార్డులు, ఆహార పదార్థాలను పరిశీలించారు. గుడ్ల నాణ్యత ఇతర వాటిలో కాలపరిమితిని చూశారు. కేంద్రంలో అపరిశుభ్ర వాతావరణం ఉండటంపై అంగన్వాడి ఆయాపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడీ కేంద్రంలో ఇలాంటి వాతావరణం ఉంటుందా అంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు.

సిబ్బంది పని తీరు మెరుగుపడాలన్నారు. అక్కడ పిల్లల తల్లిదం డ్రులు, స్థానికులతో మాట్లాడి కేంద్రం పనితీరు గురించి ఆరా తీశారు. ప్రభు త్వం నుంచి వచ్చేవన్నీ సక్రమంగా అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పిల్లలు, గర్భి ణీలు, బాలింతలకు ప్రభు త్వం నుంచి అందే వాటిని క్రమం తప్పకుండా ఇవ్వాలన్నారు. ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎక్క డైనా నిర్లక్ష్యం ఉంటే చర్యలు తప్పవని ఎమ్మెల్యే దగ్గుపాటి హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో అధికారులు, వాల్మీకి ఫెడరే షన్ డైరెక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, టిడిపి నాయకులు గోళ్ళ సుధాకర్ నాయుడు, ఐటిడిపి నాయకుడు మధు పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## వంకమద్ది చెరువుకు జలహారతి



జలహారతి నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తదితరులు

నంబులపూలకుంట, జనవరి 5 ప్రభాతవార్త

మండల పరిధిలోని వంకమద్ది చెరువు జలహారతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే చేతులు మీదుగా జలహారతి నిర్వహించారు. హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణా జలాలలో వంకమద్ది చెరువు నిండి వంకపారడం ఎంతో ఆనందదా యకమని రైతులు, ప్రజలు, మండల వాసులకు ఎన్నోయేళ్లుగా కృష్ణా జలాలకు ఆశించారని ఈ ఏడాది నీరు రావడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ చెరువు కింద 400 ఎకరాలకుపైగా ఆయకట్టు సాగు ఉందన్నారు. వంకమద్ది, మరికొమ్మెదిన్నె, ఎన్‌పికుంట, బందారు చెట్లపల్లి, గురివిరెడ్డి వారిపల్లి, నల్లగుట్లపల్లికి చెందిన ఆయకట్టు దారులు ఉన్నారని తెలిపారు. చెరువు నింద టంతో రెండు ఉపంటలు సాగు చేసుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం తహశీల్దార్ దేవేంద్రనాయక్, ఎంపిడిఓ పార్థసారధి, ఈఓఆర్ మాధవరెడ్డి, ఇరిగేషన్, జెఈ మహేష్, హౌసింగ్ ఏఈ బాలాజీ, మండల కన్వీనర్ శ్రీరాములు నాయుడు, సింగల్ విండో అధ్యక్షుడు చంద్రశేఖర్‌నాయుడు, ఎంపిపి ఈటె రాము, సర్పంచు రాధమ్మ, నాయకులు దండే రవి, వంకమద్ది నరసింహులు, రవి, నాగేంద్ర, హనుమంతరెడ్డి, తదితర గ్రామ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.